

# నగరంలో వర్షం..

**రోడ్లపైకి చేరిన నీరు**

**వాహనదారులకు తిప్పలు**

**హైదరాబాద్, నవంబరు 2,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఆదివారం సాయంత్రం పలుచోట్ల ఒక్కసారిగా వర్షం కురిసింది. కుత్బుల్లాపూర్, బహదూర్‌పల్లి, సూరారం, షాపూర్‌నగర్, జీడిమెట్ల, బాలానగర్, జగద్గిరిగుట్ట, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, సుచిత్రలో వానపడింది. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, జేఎన్టీయూ, మూసాపేట, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, ఆల్విన్ కాలనీ, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారంలో వర్షం కురిసింది. అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట, మారేడ్‌పల్లి, యూసుఫ్‌గూడ, వెంకటగిరి, ఎస్‌ఆర్‌నగర్, సనత్‌నగర్, రహమత్‌నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, కృష్ణానగర్, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షం పడింది. వర్షంతో ఒక్కసారిగా వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.



హైదరాబాద్ వార్త



# గ్రేటర్‌లో "అండర్ గ్రౌండ్ విద్యుత్"

**21,643 కిలోమీటర్లు.. 11కేవీ విద్యుత్ లైన్లు**

**దశలవారీగా పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు**

**వచ్చేనెలలో పనులు ప్రారంభించేలా డిస్కం చర్యలు**



**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** గ్రేటర్‌లో భవిష్యత్‌లో వేలాడే విద్యుత్ కనిపించకుండా కేవలం అండర్ గ్రౌండ్ (భూగర్భ) కేబుళ్లతో విద్యుత్ సరఫరా అందించేదిశగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) ప్రతిపాదనలు సిద్ధం చేసింది. గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న 21,643 కిలోమీటర్ల 11 కేవీ ఓవర్ హెడ్ లైన్లు దశలవారీగా అండగ్రౌండ్ కేబులింగ్ చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా బెంగళూర్‌లో ఓవరహెడ్ విద్యుత్ లైన్లను అండర్ గ్రౌండ్ కేబులింగ్ కన్వర్షన్ చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ అవలంస్తున్న విధానమే గ్రేటర్‌లో అవలంబించాలని డిస్కం భావిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ మొత్తంగా భూగర్భ కేబుళ్ల వ్యవస్థ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనే ప్రభుత్వ ఆదేశాలతో డీపీఆర్‌ను సిద్ధం చేసింది. ఇక్కడ 21 వేల కిలోమీటర్లుఉన్న 11 కేవీ, 3 వేల కిలోమీటర్లకు పైగా ఉన్నా 33/11 కేవీ ఓవర్ హెడ్ విద్యుత్ లైన్లను దశలవారీగా(ఫేజ్1, ఫేజ్2, ఫేజ్3) అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థగా మార్చే అంశాలపై దృష్టిసారించారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలోని మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్ జోన్ పరిధిలోని 10 సర్కిళ్ల లో భూగర్భ కేబుల్ వ్యవస్థతో విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే 26 డివిజన్లలో క్షేత్రస్థాయిలో ఉన్న విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాల వివరాలు టీజీఎయిమ్స్ యాప్ లో పొందుపరిచారు. సెక్షన్ల వారీగా అండం గ్రౌండ్ కేబుళ్ల వేసేందుకు ఉన్న పరిస్థితులను ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి కార్పొరేట్ కార్యాలయానికి నివేదికను పంపించారు.

**25 వేల కిలో మీటర్ల ఓవర్‌హెడ్‌లైన్లు...**

గ్రేటర్‌లో ఎల్టి 11 కేవీ, 33 కేవీ, 132 కేవీ విద్యుత్ లైన్లు సుమారు 25 వేల కిలోమీటర్ల వరకు ఉన్నాయి. 33 కేవీ ఓవర్ హెడ్ లైన్లు 3,725 కిలోమీటర్లు ఉండగా, 11 కేవీ ఓవర్ హెడ్ లైన్‌లు 21,643 కిలో మీటర్లు ఉన్నాయి. ప్రస్తుతం ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు ఉన్న ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ కేబుళ్లు వేసేందుకు పరిస్థితులు అనుకూలంగా లేని ప్రాంతాల్లో ఏబీ (ఎయిర్ బంచుడ్) కేబుల్స్ వేసే ప్రతిపాదనలు పరిశీలిస్తోంది. గ్రేటర్లో ఓవర్ హెడ్ విద్యుత్ లైన్లను దశలవారీగా భూగర్భ కేబుల్ వ్యవస్థగా మార్చేందుకు సుమారు రూ.14-15 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభించిన తర్వాత వ్యయంపై స్పష్టమైన అంచనా వస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులు దశలవారీగా చేపట్టాలని, మొదట ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు తొలగించి ఆయా ప్రాంతాల్లో భూగర్భ కేబుల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని దక్షి ణ డిస్కం భావిస్తోంది.

**ఇతర నగరాల్లో పరిశీలన..**

అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థల పనితీరును విద్యుత్ ఇంజనీర్లు బెంగళూరు, ముంబాయి నగరాల్లో ఇంజనీర్లు కొన్ని నెలల క్రితం నేరుగా వెళ్లి పరిశీలించి వచ్చారు. కలకత్తాలో సైతం మొదటి నుంచి అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ వినియోగిస్తుండటంతో వాటి పనితీరు, ప్రాజెక్టుకు బ్యాంకు రుణాలు, సాంకేతిక సమస్యలు, నష్టాలు, లాభాలు,ప్రమాదాలతోపాటు ఇతర అంశాలపై స్థానిక ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు.

# పాన్‌షాప్ యజమాని హత్య కేసులో ఐదుగురు అరెస్ట్

**చార్మినార్, నవంబరు 2 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ గౌస్‌నగర్‌లో గత నెల 29వ తేదీన పాన్‌షాపు యజమాని షేక్ మొహ్‌సిన్‌ను హత్య చేసిన కేసులో ఐదుగురు నిందితులైన సయ్యద్ షా ఫహద్(23), సయ్యద్ సోహెల్ (21), మహ్మద్ అమేర్(24), మహ్మద్ బిన్ అబ్దుల్లా సైఫీ అలియాస్ తోఫీ(32), షేక్ అఫ్రోజ్ (30)లను బర్లడ్లగూడపోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను చాంద్రాయణగుట్ట ఏసిపి సుధాకర్, బండ్లగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.దేవేందర్‌తో కలిసి వెల్లడించారు. గౌస్‌నగర్ లో పాన్‌షాపు నిరహిస్తున్న షేక్ మొహ్‌సిన్‌కు (23) సయ్యద్ షా ఫహద్(23), మహ్మద్ హమేర్ (21), మహ్మద్‌బిన్ అబ్దుల్లా సైఫీ అలియాస్ తోఫీ స్నేహితులు. కాగా జంతువులను దొంగతనం చేసిన కేసులో జైలుకు వెళ్లిన రియాజ్, హస్మత్ ముఠాతో సయ్యద్ షా ఫహద్, మహ్మద్ బిన్ అబ్దుల్లా సైఫ్ అలియాస్ తోఫీలకు గొడవలు జరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం రియాజ్ జైలు నుంచి బయటకు వచ్చాడు. సయ్యద్ షా షహద్, మహ్మద్ బిన్ అబ్దుల్లా సైఫీ వల్లే జైలుకు వెళ్లామని వారిపై పగ తీర్చుకుంటామని రియాజ్ పాన్‌షాపు యజయాని షేక్ మొహ్‌సిన్‌తో చెప్పాడు. ఈ విషయాన్ని షేక్ మొహ్‌సిన్ తన స్నేహితులైన ఫహద్, మహ్మద్ బిన్ అబ్దుల్లా సైఫీ అలియాస్ తోఫీలకు తెలియజేశాడు. ఐదు లక్షల రూపాయలు ఇస్తే మీ మధ్య రాజీ చేస్తానని ముహ్‌సిన్ వారికి తెలిపాడు. తమకు సంబంధించిన సమాచారాన్ని మొహ్‌సిన్ రియాజ్, హస్మత్ ముఠాకు అందజేస్తున్నాడని అనుమానం సయ్యద్ షా షహద్, మహ్మద్‌బిన్ అబ్దుల్లా సైఫీకి కలిగింది. కాగా షేక్ మొహ్‌సిన్‌ను హత్య చేయాలని వారు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలోనే గత నెల 29వ తేదీ రాత్రి సయ్యద్ షా ఫహిద్, సయ్యద్ సోహెల్, మహ్మద్ అమేర్ (24)లు కలిసి స్నేహితులైన సోహెల్, అఫ్రోజ్‌లతో కలిసి జల్‌పల్లిలో మద్యం తాగారు. చాంద్రాయణగుట్ట నుంచి ఆటోలో గౌస్‌నగర్‌లోని మొహ్‌సిన్ పాన్‌షాపు వద్దకు సయ్యద్ షా ఫహద్, మహ్మద్ అమేర్, మహ్మద్ బిన్ అబ్దుల్లా సైఫీ అలియాస్ తోఫీలు వచ్చారు. మొహ్‌సిన్‌ను పాన్‌షాపు నుంచి బయటకు లాగి కత్తులతో పొడిచి అక్కడినుంచి వారు పారిపోయారు. మొహ్‌సిన్‌ను హత్య కేసులో ఐదుగురు నిందితులను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి మూడు చాకులు, రెండు ద్విచక్ర వాహనాలు, ఆటోను స్వాధీ నం చేసుకున్నారు. ఈ కేసును బండ్లగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




కేసు వివరాలను వెల్లడిస్తున్న చాంద్రాయణగుట్ట ఏసిపి సుధాకర్

### ప్యారడైజ్ మెట్రో స్టేషన్ పై నుంచి దూకిన వ్యక్తి మృతి

**బేగంపేట నవంబరు 2, ప్రభాతవార్త :** ప్యారడైజ్ మెట్రో స్టేషన్‌పై నుంచి కిందకి దూకి ఆత్మహత్యకు యత్నించి తీవ్ర గాయాలపాలై గాంధీలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. బేగంపేట పోలీసు స్టేషన్ పరిధిలో గత నెల 31వ తేదీన ఉదయం గుర్తు తెలియని వ్యక్తి ప్యారడైజ్ మెట్రో స్టేషన్ పై నుంచి దూకి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సమాచారాన్ని స్థానికులు డయల్ 100కు అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పెట్రోలింగ్ వాహనం కానిస్టేబుల్ వెంకటేష్‌గౌడ్ అక్కడకు చేరుకుని 108వాహనంలో తీవ్ర గాయాలకు గురైన వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఆ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలియజేసారు. మృతుడు వివరాలు మాత్రం తెలియలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల సేవలన్నీ ఒకేవేదికపైకి..

*** "ఈసిఐనెట్"పేరుతో ఎలక్షన్ కమిషన్ అప్లికేషన్ * 40కిపైగా యాప్‌లన్నీ ఏకీకృతం..**

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** దేశంలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, నిర్వహణ, ఫలితాల వెల్లడి, అభ్యర్థుల వివరాలు, ఓటర్ల నమోదు, సందేహాల నివృత్తి.. ఇలా ఎన్నికల సేవలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని ఒకచోట అందుబాటులో ఉండేలా సరికొత్త డిజిటల్ వేదిక ఈసీఐ- నెట్ మొబైల్ అప్లికేషన్‌ను ఇటీవలే భారత ఎన్నికల సంఘం ప్రారంభించింది. దీంతో ఎన్నికల సంఘానికి సంబంధించిన వేర్వేరు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం పౌరులకు తప్పినట్లయింది.




**40 యాప్‌లతో అనుసంధానం..**

ఎన్నికల సంఘం సమాచారం కోసం ఇప్పటి వరకు ఉపయోగిస్తున్న 40 వెబ్‌సైట్ల మొబైల్ యాప్‌ల అనుసంధానంతో "ఈసిఐనెట్"ను ఈసిఐ రూపొందించింది. అఫిడవిట్ పోర్టల్, ఇండియా ఎవెబ్, రిజల్ట్ వెబ్‌సైట్, ఎలక్షన్ (ఆర్కేవ్), ఈసిఐ స్వీప్, ఈసిఐ వెబ్‌సైట్, ఎలక్షన్ ట్రెండ్స్, సివిజిల్, ఈఎంఎస్, ఆర్టీఐ, ఎన్కోర్, మీడియా వోచర్, సువిధ, అబ్జర్వర్ పోర్టల్, ఎలక్షన్ ప్లానింగ్, ఐఈఎంఎస్‌ఏరోనెట్ 2.0, ఓటర్స్ సర్వీస్ పోర్టల్, సర్వీస్ ఓటర్‌పోర్టల్, ఈటిపిఎంబిఎస్, ఎస్జీఎస్సీ, ఎలక్ట్రోరల్ సెర్చ్‌వెబ్‌సైట్లతోపాటు ఎరోనెట్ యాప్, బిఎల్‌వో యాప్, సివిజల్, డిసైడర్, ఎన్‌కోర్ నోడల్, ఈఎంఎస్, ఇన్వెస్టిగేటర్, కేవైసి, మానిటర్, అబ్జర్వర్, సాక్ష్యం, ఓటర్ టర్నౌట్ తదితీర అప్లికేషన్లను ఒకే గొడుగుకిందకు ఈసిఐ తెచ్చింది. దీంతో ఇక నుంచి అన్ని సేవలు ఒకే చోట లభ్యం కానున్నాయి.

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికలతో ప్రరంభమైన ఈఅప్లికేషన్ సేవలు అన్నిరాష్ట్రాల్లో అందుబాటులోకి రానుంది. మదర్ ఆఫ్ ఆల్ అప్లికేషన్‌గా ఈసిఐనెట్ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంది.

# నేడు అఫ్జల్‌గంజ్ గురుద్వారా నుంచి శోభయాత్ర ప్రారంభం

**అఫ్జల్‌గంజ్, నవంబర్ 2 ప్రభాతవార్త:** సిక్కుల మతగురువు గురునానక్ దేవ్‌జీ 556వ జయంతోత్సవాలను పురస్కరించుకుని అఫ్జల్‌గంజ్ గురుద్వారా ఆధ్వర్యంలో సోమవారం విశాల్ శోభయాత్రను ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. శోభయాత్రలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సిక్కులు విచ్చేసి అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈఏడు అఫ్జల్‌గంజ్ గురుద్వారా నుంచి గురునానక్ జయంతి ఉత్సవ విశాల్ శోభయాత్ర ప్రారంభమై అఫ్జల్‌గంజ్ బస్ టెర్మినల్, సిద్ధింబర్ బజార్, ఉస్మాన్‌గంజ్, ఎంజె మార్కెట్‌లమీదుగా నవరంగ్‌మహల్, పుత్లీబౌలి మీదుగా పత్తర్‌కీమజీద్, రామమందిరం మీదుగా సెంట్రల్‌గురుద్వారా సాహెబ్‌ల మీదుగా అఫ్జల్‌గంజ్‌లోని గురుద్వారాకు చేరుకుంటుందన్నారు.

# గల్లీల్లో, బస్తీల్లో హోరెత్తిన ఎన్నికల ప్రచారం



రహ్మత్‌నగర్‌లో ప్రచారంలో మంత్రి పొంగులేటి



యూసుఫ్‌గూడలో ప్రచారంలో పాల్గొన్న పద్మారావు

**జూబ్లీహిల్స్, నవంబరు 2, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు బస్తీలు, గల్లీలు రాజకీయ పార్టీల ప్రచారాలతో హోరెత్తుతున్నాయి. గల్లీకి ఒక నాయకుడు అనుచరగణంతో తిరుగుతూ తమ పార్టీ అభ్యర్థికి ఓటేయాలంటూ తిరుగుతున్నారు. జెండాల రెపరెపలు, గుర్తుల నినాదాలు, వంగివంగి దండాలు ఇలా ఉదయం నిద్ర లేచిన దగ్గరి నుంచి రాత్రి పడుకునే వరకు ప్రజల చెవుల్లో ప్రచార నినాదాలు హోరెత్తుతున్నాయి. గల్లీగల్లీలు రాజకీయ నాయకులతో, వివిధపార్టీ నేతల ఊకదంపుడు ఉపన్యాసాలతో మార్మోగుతున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఆదివారం పలు రాజకీయ పార్టీల ముఖ్య నేతల పర్యటనలతో ప్రచార కార్యక్రమం కొనసాగింది. రహమత్‌నగర్ డివిజన్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర చేశారు. గల్లీల్లోకి వెళ్లి ప్రజలను పలకరించి ఓట్లు అభ్యర్థించారు. చిరు వ్యాపారులు, షాపుల యజమానుల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. శ్రీరామ్ నగర్, సంధ్యనగర్, కార్మికనగర్, వినాయకనగర్, ఎస్పిఆర్ హిల్స్‌లో ఆయన పాదయాత్ర కొనసాగింది. సోమాజీగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడ, శాలివాహన నగర్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటించారు. సీఎం వ్యాఖ్యలను బీజేపీ, బిఆర్ఎస్ వక్రీకరిస్తున్నాయని అన్నారు. సంక్షేమ పథకాలు ఏవి నిలిచిపోవని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని అన్నారు. తాను రాజు కాదని, ప్రజల సొమ్ముకు ధర్మకర్తనని సీఎం అనేకసార్లు చెప్పారని గుర్తుచేశారు. అక్రమ నిర్మాణాలను తొలగించే ముందు పేదలకు పునరావాసం కల్పించాకే చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచిన 9 దళిత సంఘాల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యూసుఫ్‌గూడ డివిజన్ నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ యూసుఫ్‌గూడ డివిజన్‌లో పర్యటించారు. బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలంటూ గల్లీలు, బస్తీలు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మరోవైపు కాంగ్రెస్ నుంచి రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కేటీఆర్, బీజేపీ నుంచి కిషన్‌రెడ్డి ముగ్గురు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

# ఉద్యానవనంలో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

**దృష్టి పెట్టిన ప్రధాన పార్టీలు**

**జూబ్లీహిల్స్, నవంబరు 2, ప్రభాతవార్త** పోటీపడుతున్న ప్రధాన పార్టీలు జూబ్లీహిల్స్, ఉద్యానవనాలు ఎన్నికల ప్రచారానికి కేంద్రంగా మారాయి. ఆదివారం కావడంతో ప్రధాన పార్టీలు అన్నీ ఉద్యానవనాల్లో ప్రచారంపై దృష్టి సారించాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా యూసుఫ్‌గూడా కృష్ణకాంత్ పార్క్‌లో మార్నింగ్‌వాకర్స్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బీజేపీ అభ్యర్థి తరుపున ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన వాకర్స్‌తో సరదాగా కాసేపు ముచ్చటించారు. స్థానిక సమస్యలపై చర్చించారు. ప్రజలు, యువత, పెద్దలు, వృద్ధులు అందరూ మమేకమై, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసంబద్ధ పాలన, అవినీతి, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో ప్రజలను విసిగించిందని వాకర్స్‌తో అన్నారు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల కుమ్మక్కు రాజకీయాలు ప్రజలకు ఇప్పుడు స్పష్టంగా అర్థం అవుతున్నాయన్నారు. ఈ మూడు పార్టీలు ప్రజల అభివృద్ధి కన్నా తమ రాజకీయ ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, పారదర్శక పాలన గురించి మోదీ పాలన గురించి ప్రజలకు వివరించారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలు బీఆర్ఎస్ గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజల్ని మోసం చేశాయన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమస్యలను ప్రజల ఇబ్బందులను పరిష్కరించగల ఏకైక పార్టీ బీజేపీనే అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ఉదయం కృష్ణకాంత్ పార్క్‌లో నిర్వహించిన ఎన్నికలప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని వాకర్స్‌ను కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. నవీన్‌యాదవ్ స్థానికుడని, విద్యావంతుడని నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలపై అండగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ తో ఉత్సాహంగా మాట్లాడుతూ ముందు సాగారు.



కృష్ణకాంత్ ఉద్యావనంలో కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం



కృష్ణకాంత్‌పార్కులో ప్రచారంలో పాల్గొన్న మహేష్‌కుమార్‌గౌడ్, పొన్నం

## మల్లన్న సన్నిధిలో ఘనంగా దీపోత్సవం

**కొమురవెల్లి, నవంబరు 2, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధిలో ఆదివారం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్తీక శుద్ధ ద్వాదశి సందర్భంగా శ్రీ స్వామి వారి మహామండపంలో కార్తీక దీపోత్సవంలో భాగంగా 12వ రోజు శ్రీసూక్త, దుర్గా సూక్త, సరస్వతి సూక్త పారాయణ దీపోత్సవం జరిపించారు. కార్యక్రమం లో ఆలయ కార్య నిర్వహణ అధికారి టి.వెంకటేష్, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దీపోత్సవంలో పాల్గొని తరించారు. ఆలయ సిబ్బంది భక్తులకుదీప ప్రమిదలు, పూజ సామాగ్రి సమ కూర్చారు. అనంతరం ఆలయ అర్చకులు దీపోత్సవంలో పాల్గొన్న సువాసినులకు ప్రసాద తాంబూలములను అందజేసి ఆశీర్వదించారు.



మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# గురుకులంలో కలకలంపై విచారణ

**షాద్‌నగర్, నవంబరు 2, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ నాగర్ కర్నూల్ గురుకుల మహిళా కళాశాల విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్ శైలజ అవలంబిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆదివారం కళాశాల విద్యార్థినిలు పెద్ద ఎత్తున షాద్ నగర్ చౌరస్తా, 44 నెంబర్ జాతీయ రహదారిపై గంటల పాటు ఆందోళనలు నిర్వహించారు. ప్రిన్సిపల్ శైలజ వ్యవహార తీరును తప్పుపడుతూ వారు న్యాయం కోసం రోడ్డు ఎక్కారు. ఈ నేపథ్యంలో సాంఘిక సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ నిర్మల, స్థానిక ఏసిపి లక్ష్మీనారాయణ పట్టణ సిఐ విజయ్ కుమార్ తదితరుల సహకారంతో విద్యార్థులను ఆందోళన శాంతింపజేసి వారి సమస్యలను వేరువేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో కళాశాల భవనానికి చేరుకున్న సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో పాటు ఏసిపి లక్ష్మీనారాయణ సిఐ విజయకుమార్ తదితరులు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో ప్రిన్సిపల్ శైలజ తమను వేధిస్తున్నారని.. ఆమెపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు సంక్షేమ శాఖ అధికారులతో పాటు స్థానిక పోలీసులకు దృష్టికి తీసుకోవచ్చారు. విద్యార్థుల దగ్గర ఫీజులు అనైతికంగా వసూలు చేయడం, వంట సరుకులు దొంగతనంగా బయటకి తరలించడం, భోజనాలకు సంబంధించి తమకు ఇబ్బందులకు గురి చేయడం అనేక అక్రమాలతో పాటు బెదిరింపులు వసూళ్లకు పాల్పడుతున్న ప్రిన్సిపల్ శైలజపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రామ సుభిక్షాన్ని కాంక్షిస్తూ హోమాలు

### -పూజాలో పాల్గొన్న భారది నరసింహారెడ్డి కుటుంబీకులు

**మనూర్, నవంబరు 2, ప్రభాతవార్త:** గ్రామ సుభిక్షాన్ని కాంకిస్తూ మండల పరిధిలోని మాయికోడ్ గ్రామస్థులు ప్రతి మాసం తొలి ఆదివారం వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హోమ పూజా కార్యక్రమాలు ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన బారాది నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు, ప్రసాద వితరణ (అన్నదానం) అందచేశారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాయికోడ్‌లో హోమాలు నిర్వహిస్తున్న భక్తులు



పరిశ్రమ నిర్మాణ పనుల దృశ్యం

## అనుమతులు లేకుండానే పరిశ్రమ నిర్మాణం పనులు

### చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు

**హత్నూర ,నవంబరు 2, ప్రభాతవార్త:** హత్నూర మండలం చందాపూర్ గ్రామం పరిధిలో ప్రభుత్వం అనుమతులు లేకుండానే ఒక పరిశ్రమ నిర్మాణ పనులు చేపడుతుందని, ఐనా సంబంధింత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు పలువురు ఆరోపిస్తున్నారు. నూతనంగా పరిశ్రమ పెట్ట డానికి నిర్ణయించుకున్న యాజమాన్యం హెచ్ఎండిఏ అనుమతులు కానీ, గ్రామ పంచాయతీ అనుమతులు కానీ తీసుకోకుండానే నిర్మాణం పనులు కొనసాగిస్తుందని వారు ఆరోపిస్తున్నారు. నిర్మాణాలకు అవసరమైన అనుమతుల అనంతరమే నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉండగా, అవేవీ పట్టించుకోని పరిశ్రమ తమ నిర్మాణ కార్యకలా పాలని యధావిధిగా కొనసాగిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు లోపల షెడ్డు నిర్మాణం కూడా నిర్మించి పూర్తి చేసిందని, అయిన ప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే కార్య కలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవ డంతోనే, నిర్మాణాపనులు సాగుతున్నాయని వారువిమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్మాణంపనులలో నిబంధనలు అమలు జరిగేలా తగిన చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి రిజ్వాన్‌ను వివరణ కోరగా రేర్ సీల్ పరిశ్రమకు ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని ఆయన పేర్కొన్నారు. అనుమతులు అనంతరమే పనులు చేపట్టాలని ఇప్పటికే తెలియజేశామని ఆయన అన్నారు. నోటీసులు చారీ చేయనున్నట్లు అయన పేర్కొన్నారు. పరిశ్రమ ప్రతినిధి మాట్లాడుతూ హెచ్ఎండియకు ప్రతిపాదనలు పంపించామని, అనుమతి రావాల్సి ఉందన్నారు.

## ఆపద వస్తే ...

# అంబులెన్సు రాదు..

### ..పెద్ద మున్సిపాలిటీకి ఒకే అంబులెన్సు
### ..ఉన్న ఒక అంబులెన్సు కాలం చెల్లినదే
### ..పట్టించుకోని అధికారులు...

**నారాయణఖేడ్, నవంబరు 2, ప్రభాతవార్త:** అత్యవసర సమయాన ఫోన్ చేస్తే కుయ్... కుయ్ .. మని పరుగు పరుగున రావాల్సిన అంబులెన్సు నారాయణఖేడ్ మండల కేంద్రంలో కనిపించేచట్లేదని పలువురు ప్రజలు అంటున్నారు. 108 నంబర్ కు ఎన్ని సార్లు ఫోన్ చేసిన అత్యవసర సమయంలో అందుబాటులోకి రావట్లేదని పలువురు క్షతగాత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో మొత్తం 5 అంబులెన్సులు ఉండగా అందులోను కొత్తవి 3 కాగా 2 పాతవి వున్నాయి . అందులో కల్హేర్, సిర్గాపూర్, కంగ్టి నూతన అంబులెన్సు కాగా నారాయణఖేడ్, నూర్ 2 పాతవి. అవి కాలం చెల్లినవి ఉండడంతో రోగులు నానా ఇదిలా ఉండగా పడుతున్నారు. మారుమూల ప్రాంతమై కారస్గుత్తి, నాగలిగిద్ద లాంటి ప్రాంతాల్లో అంబులెన్సు సదుపాయము లేదు. అసలే ఆ మండలాల్లో కొన్ని తాండాలను రహదారులు లేక గర్భిణీ మాతలు రోడ్ పైనే ప్రసవం జరిగిన సంఘటనలు చూసాము. ఇంత జరిగిన అటు అధికారులకు గాని, ప్రజాప్రతినిధులకు గాని చీమ కుట్టినట్లు కూడా కావట్లేదని ఆయా అయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఒకవేళ అత్యవసరం వుండి ఫోన్ చేస్తే అవి సకాలంలో రావు. దింతో గత్యంతరం లేక ప్రయివేట్ వాహనాలకు ఆశ్రహించాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్దర్భంలో ప్రాణాలకు ముప్పు వచ్చినా సంఘటనకు వున్నాయి కూడ ,108 అంబులెన్సు లో ప్రథమ చికిత్స కు అవసరమైన పరికరాలు, మందులు కూడా సరిపడ రావట్లేదననే అపవాదం కూడా లేకపోలేదు.మండలం మొత్తం 62850 పాపులేషన్ ఉన్ పాత అంబులెన్స్ ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంబులెన్సు ను మార్చడంతో పాటు నూతన అంబులెన్సు వచ్చేలా ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకోని 108 అంబులెన్సు కేతహించే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




కాలం చెల్లిన అంబులెన్స్




పాత అంబులెన్స్ దృశ్యం



జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## సిఎస్‌సి హెల్త్ టెస్ట్‌లను రద్దు చేయాలి

### జీవో నంబరు 12ను సవరించాలి
### రెన్యువల్ కానీ 12 లక్షల మంది కార్మికుల
### బోర్డు కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యువల్ చేయాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని...భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు భీమా కంపెనీలకు ఇచ్చిన జీవో నంబరు 12ను సవరించాలని బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రామ్మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కార్మిక కర్షక భవనంలో ఆదివారం జిల్లా బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(బిసిడబ్ల్యుయు-సిఐటియూ) జిల్లా 4వ మహాసభ జిల్లా అధ్యక్షులు చింతల వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నుంచే సంక్షేమ పథకాలు అందించాలన్నారు. సహజ మరణానికి రూ. 5లక్షల ఎక్సిగ్రేసియా చెల్లించాలన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్‌బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులను ఖర్చు చేయాలని కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని ఇప్పటివరకు నియమించకుండా ఆ ప్రభుత్వం, కార్మికశాఖ అధికారులు ఎలాంటి గుర్తింపు లేని భీమా కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టికొడుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2009 నుంచి 2025 వరకు బోర్డులో 28 లక్షల కార్మికులు నమోదు చేసుకున్నారని తెలిపారు. 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం రూ.2,309 చొప్పున రూ.346,36 కోట్లు ప్రైవేటు భీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారని ఆరోపించారు. 13 లక్షల కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. 12 రకాల స్కీముల్లో 4 మాత్రమే భీమా కంపెనీలకు అప్పగించి మిగతా 8 స్కీములను కార్మికులకు అందకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు అందాల్సిన నష్టపరిహారాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తు న్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే సిఎస్‌సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలన్నారు. అక్రమంగా భీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు బోర్డులో జమ చేయలన్నారు. పెండింగ్‌లోఉన్న క్లైయిమ్స్‌కు నిధులు విడుదల చేయాలన్నారు. రెన్యువల్ కానీ 12 లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యువల్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహాసభలో సిఐటియూ ప్రతినిధులు, యూనియన్ నాయకులు గోపాల స్వామి, భాస్కర్, చొప్పరి రవికుమార్, రాజపేట శ్రీనివాస్, నాగరాజు, చిట్టి శ్రీనివాస్, కనగండ్ల శంకర్, వెంకటస్వామి, అంజనేయులు, ప్రభాకర్, యాదగిరి, నాగమణి, రేణుక, బాలలక్ష్మీ,సత్తయ్య, మల్లేశం, గణేష్, చంద్రయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

## బకాయిలు ఇవ్వకుండా విజిలెన్స్ దాడులా

### -ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, నవంబరు 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంజిరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయక ఇబ్బంది పెట్టిందని, ఆదే వారిలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపుగా 12 వందల కోట్ల విడుదల చేసి మిగతావి దశల వారిగా విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చిందని గుర్తు చేశారు. కమీషన్ల కొరకు కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేస్తున్నారని, విద్యార్థులకు మాత్రం బకాయిలు విడుదల చేయక పోవడం తగునా అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లించకుండా ప్రయివేట కళాశాలలపై విజిలెన్స్ దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. 10లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల సమ్మెకు తమ పార్టీ మద్దతు ప్రకటించిందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ త్వరలో ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అంజిరెడ్డి హెచ్చరించారు.

# చైతన్యంతోనే అవినీతి నిర్మూలన

### -విజిలెన్స్ వారోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్



జ్యోతి వెలిగించి విజిలెన్స్ వారోత్సవాలను ప్రారంభిస్తున్న హైడ్రా కమిషనర్

**రామచంద్రాపురం, నవంబురు 2, ప్రభాతవార్త:** వ్యవస్థల పట్ల, వాటి పనితీరుతో పాటు పౌరుల హక్కులకు సంబంధించి అందరిలోనూ అవగాహన ఉన్నప్పుడే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడంతో పాటు అనుసరించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత, వాటిని అమలు చేసే వారిపై ఉందన్నారు. గొలుసు కట్టు చెరువుల ప్రాధాన్యత, నాలాల ఆవశ్యకత, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూముల పరిరక్షణవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలందరికి తెలిసేలా హైడ్రా చర్యలు తీసుకుంటుందన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా రామచంద్రాపురం పట్టణం బిహెచ్ఈఎల్ యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ జ్యోతి వెలిగించి ప్రారంభించి ప్రసంగించారు. హైడ్రా రాకముందు చెరువ ఎఫ్టీఎల్, బఫర్ పట్ల చాలా మందిలో అవగాహన లేదని, ప్రస్తుతం దాదాపుగా ప్రతి ఒక్కరికి తెలిసేలా చేశామన్నారు. ఇటీవల హైడ్రా వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పాఠశాల విద్యార్థులు చెరువుల ఎఫ్‌టిఎల్(ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్, నాలాల బఫర్ కాపాడాల్సిన అవసరాన్ని కళ్లకు కట్టారన్నారు. చెరువుల చెంత, నాలాల పక్కల ఇంటి స్థలం కొనేవారు పైన పేర్కొన్న లెక్కలన్నీ సరిచూసుకుని కొంటారన్నారు. నగర భవిష్యత్తుకు హైడ్రా చేస్తున్న కృషికి ప్రజలందరి సహకారం లభిస్తుంటే వాటి అవశ్యకతను తెలుసుకోవడంతనే సాధ్యమైందని గుర్తు చేశారు. ఏడాదిలో దాదాపు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడిందన్నారు. ఎన్ఆర్ఎస్సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) తెలిపిన వివరాల ప్రకారం నగరంలో 61 శాతం చెరువులు కనుమరుగయ్యాయని, ఇదే కొనసాగితే వచ్చే 15 ఏండ్లలో మొత్తం చెరువులు కనుమరుగవడం తథ్యమని హెచ్చరించారు. చెరువులతో పాటు నాలాల పరిరక్షణకు హైడ్రా నడుం బిగించిందన్నారు. మొదటి విడతగా 6 చెరువులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. చెరువులు, నాలాలు ఆక్రమణకు గురికాకుంటే వరదలను నియంత్రించగలమన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులతో పాటు విద్యార్థులకు అవార్డులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ అందచేశారు. కార్యక్రమంలో బిహెచ్ఈఎల్ జనరల్ మేనేజర్ ఏవి నాగభూషణ్, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్‌తో సత్ఫలితాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ టౌన్, నవంబరు 2, ప్రభాతవార్త:** భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కరించడానికి జిల్లాలో 22 అక్టోబర్ నుండి 01 నవంబర్ వరకు, 10 రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. గడిచిన 10 రోజుల్లో, తాసిల్దార్‌ల పరిధిలో 183, ఆర్డీవోల పరిధిలో 661 మరియు జిల్లా కలెక్టర్ స్వయంగా 168 ఫైల్స్ క్లియర్ చేసి జిల్లా మొత్తంలో 1012 దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించడం జరిగిందని తెలిపారు. 1424 ఫైల్స్ తాసిల్దార్లు వాళ్ల పరిధిలో విచారణ పూర్తి చేసి ఆర్డిఓలకు పంపడం జరిగిందని తెలిపారు. 76 ఫైలు ఆర్డివోలు అడిషనల్ కలెక్టర్‌కు, 61 ఫైల్లు అడిషనల్ కలెక్టర్ నుండి కలెక్టర్‌కు వెళ్లడం జరిగిందని తెలిపారు. మొత్తం జిల్లాలో ఈ 10 రోజుల వ్యవధిలో సుమారుగా 1012 దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించడం, 1561 దరఖాస్తులను పై లెవెల్‌కి పంపడం ద్వారా, స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 2573 ఫైల్స్ వివిధ స్థాయిలలో క్లియర్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సమస్త రెవెన్యూ సిబ్బందిని అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు అన్నింటిని సాధ్యమైనంత త్వరగా నిజాయితీగా, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్

## లింగంపల్లి గురుకులంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న మంత్రి

### 51 రోజుల్లోనే రూ. 7కోట్ల 40లక్షల నిధులు మంజూరు

**మునిపల్లి, నవంబరు 2, ప్రభాతవార్త:** మునిపల్లి మండలం లింగం పల్లి గురుకుల పాఠశాల కూలీన 51 రోజుల్లోనే భవన నిర్మాణానికి రూ.7కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేయించాడని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ కుమార్, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం నాడు మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. డార్మెటరీ కూలిన వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి వెంటనే నూతన భవన నిర్మాణానికి ఎస్టీమేషన్, ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు. అప్పటి నుంచి అధికారుల వెంట పడుతూ ప్రణాళిక సిద్ధం చేసేంత వరకు పట్టువదలని విక్రమార్కుడీలా వారి వెంట పడుతూ నిధులు సాధించాడన్నారు. లింగంపల్లితో పాటు బుదేరా డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించడన్నారు. అంతేకాకుండా 30కి.మీటర్లకు ఒకటి చొప్పున పిహెచ్ సిల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఖమ్మంపల్లి, తాటిపల్లి మక్త క్యాసారం బిటిరోడ్ల పనులతో మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య తీరాబోతుందన్నారు. కంకోల్‌లో రూ.1కోటి 45లక్షల నిధులతో పిహెచ్ సి భవన నిర్మాణం పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. పెద్ద చెల్మెడలో సబ్ సెంటర్ ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బందులు తొలిగాయాన్నారు .నియోజకవర్గంలో విద్యా, వైద్యానికి మంత్రి పెద్ద పీట వేస్తున్నారన్నారు. మునిపల్లి మండలంలో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరిగిన పాపాన పోలేదన్నారు. బిఆర్ ఎస్ హయాంలో ఏదైనా అభివృద్ధి పనులు జరిగితే అది వారి వ్యక్తిగత అభివృద్ధి మాత్రమేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాంరెడ్డిమాజీ ఎంపీటీసీ పాండు, సీనియర్ నాయకులు సంగమేశ్వర్, రసూల్ పటేల్, మక్సూద్ పటేల్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీం, నరేష్, సిద్ధు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




అల్లాదుర్గంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

## రేవంత్ వ్యాఖ్యలపై కమలదళం నిరసన

**అల్లాదుర్గం, నవంబరు 2, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బిజెపి ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కేంద్రమైన అల్లాదుర్గంలో భారతీయ జనతా పార్టీ నాయకులు నల్ల భ్యాడ్జీలు ధరించి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు జిన్నా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాల రాములులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దేశ గౌరవం, జవాన్ల త్యాగాలు, జాతీయ భద్రత లాంటి అంశాలపై అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడం భారత ప్రజలకు భాదకల్పించిందని విచారం వ్యక్తం చేశారు. పహల్గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అండగా నిలిచేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటూ ఉంటే సిఎం పిఎంపై అనుచిత వాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు తమ వాఖ్యలపై సమాదానం చేప్పి తప్పు జరిగిందని ప్రజల ముందు క్షమాపణలు చెప్పాలని, లేకుంటే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల బిజేవైఎం అధ్యక్షులు వడ్ల బాలరాజ్, ఆయా గ్రామాల పార్టీ బూత్ అధ్యక్షులు సుధీర్, రవి, ప్రభాకర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# వాటేజ్ దిస్ డర్టీ..

- గురుకుల పాఠశాలలో వంటగదుల అపరిశుభ్రతపై కలెక్టర్ సీరియస్
- దగ్గిర ఉండి మరీ క్లీనింగ్
- ఇకమీదట ఇలా ఉంటే ఉపేక్షించకండి డిసివోకు ఆదేశం
- ప్రభుత్వ ఆస్పత్రిలోనూ ఆకస్మిక తనిఖీ



గురుకుల పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**మిరుదొడ్డి, నవంబరు 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదని వంట సిబ్బందిని ఆదేశించారు. డైనింగ్ హాల్, వంటగది లోపల అపరిశుభ్రంగా ఉన్నందున వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దగ్గరుండి శుభ్రం చేయించారు. డైనింగ్ హాల్, వంట గది పరిసరాలు శుభ్రంగా లేనందున గురుకుల ప్రిన్సిపల్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిసిఓకు ఫోన్ ద్వారా ఆదేశించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన : కలెక్టర్**

అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఎఎన్ఎం, అటెండర్ మాత్రమే విధుల్లో ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసి రూల్స్‌కి విరుద్ధంగా సెలవులు తీసుకుంటే విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే పేదలకు ఓపికగా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలని ఆసుపత్రికి వచ్చిన రోగులకు సూచించారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దన్నారు.